**STATE CONTROL ROOM**
**DIRECTOR HEALTH AND FAMILY WELFARE**
**ANDHRA PRADESH**
**Email:** controlroom.dhap@gmail.com

---

**పత్రికా ప్రకటన నెం .72**

తేదీ : 24/03/2020 (6.00 PM)

ప్రపంచ ఆరోగ్య సంస్థ(WHO) ప్రపంచంలోని అన్ని ప్రాంతాలను ప్రభావితం చేస్తున్న కరోనా వైరస్ వ్యాధి (కోవిడ్ -19) ఎపిడమిక్ ని పేండమిక్ గా ప్రకటించింది మరియు ప్రపంచ స్థాయిలో ప్రమాద అంచనాను అత్యున్నత స్థాయిగా వర్గీకరించింది.

COVID-19 నివారణ, అదుపు చేయడం మరియు నియంత్రణ కోసం నిఘాను బలోపేతం చేయడం వంటి అనేక చర్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది.

## A) ముఖ్యాంశాలు :

- గౌరవనీయ ముఖ్యమంత్రి గారి సందేశం: 'భయపడవద్దు, జాగ్రత్త గా వుంటే చాలు'
- 76 నమూనాలను సేకరించగా 61 నెగిటివ్ మరియు 14 పెండింగ్‌లో ఉన్నాయి
- ఒక కొత్త COVID-19 పాజిటివ్ కేసు ఈ రోజు కనుగొనబడింది.




- BOI నివేదిక ప్రకారం 453 కొత్త విదేశాల నుండి రాష్ట్రానికి వచ్చారు. వారు తప్పనిసరి నిర్బంధం లో ఉంచబడతారు మరియు పర్యవేక్షించబడతారు.
- అన్ని ప్రయోగశాలలు ఈ రోజు నుండి 24 ★ 7 ఉపయోగము లోనికి వచ్చినవి.
- కడప, విశాఖపట్నం మరియు గుంటూరు వద్ద మరో 3 ప్రయోగశాలలకు అవసరమైన పరికరాల కోసం ఆర్డర్ ఇవ్వబడింది.
- సెంపిల్ సేకరణ కోసం ప్రత్యేకమైన బృందాలు మరియు జి.పి.ఎస్ అనుసందానించిన వాహనాలు పనిచేస్తున్నాయి.
- జిల్లా మరియు ఉప జిల్లా స్థాయిలో తప్పనిసరి నిర్బందన కోసం 12131 పడకలు ఏర్పాటు చేయబడ్డాయి.

- హాస్పిటల్, లాబరేటరీ మరియు తప్పనిసరి నిర్బంధన సౌకర్యాల కోసం ఒక సీనియర్ అధికారిని నియమించారు
- విదేశాల నుండి తిరిగి వచ్చిన వారు ఇంటి వద్దే వుంచడం కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు
- విదేశాల నుండి తిరిగి వచ్చిన వారు ఇంటి వద్ద నిర్బంధం లో వున్నారో లేరో గమనించడానికి విలేజ్ మరియు వార్డ్ స్థాయి కార్యదర్శులకు రోజుకు రెండుసార్లు పర్యవేక్షిస్తున్నారు
- రోజుకు 1000 శాంపిల్స్ నిర్వహించడానికి ప్రయోగశాల సామర్థ్యాన్ని మరియు సిబ్బందిని నియమించుకోవటానికి మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ కి అధికారాన్ని ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు (GO MS No. 213 dt. 24.03.2020)

## B) సమగ్ర నివేదిక

### I. విదేశాల నుండి తిరిగి వచ్చిన వారు :

- విదేశాల నుండి తిరిగి వచ్చి ఇతర రాష్ట్రాల నుండి ప్రవేశించే వారితో రాష్ట్రం సమగ్రంగా వ్యవహరిస్తోంది. భారత ప్రభుత్వం ప్రతిరోజూ రాష్ట్రంలోకి తిరిగి వచ్చిన వారి జాబితాను తెలియజేస్తోంది. విలేజ్ మరియు వార్డ్ వాలంటీర్ల నెట్‌వర్క్‌ను ఉపయోగించి ఇంటి సర్వేతో రాష్ట్రం ఈ జాబితాను సరిచూడడం జరుగుతోంది.
- వీరిలో రోగ లక్షణాలు గల వ్యక్తులను ప్రత్యేక అంబులెన్స్‌లో ఐసోలేషన్ వార్డులకు నేరుగా పంపుతారు మరియు లక్షణం లేని వ్యక్తులు 28 రోజుల పాటు ఇంటి నిర్బంధానికి నోటీసు జారీ చేస్తారు.

| | | |
|---|---|---|
| 1 | New foreign returnees to the State today | 453 |
| 2 | Total number of foreign returnees under surveillance | 14907 |

### II. పరీవీక్షణ :

| | | |
|---|---|---|
| 1 | Number completed 28 days observation | 2723 |
| 2 | Number under home isolation as on date | 13290 |
| 3 | Number under Hospital admission as on date | 84 |

**District wise Details**

| District | Total under surveillance |
|---|---|
| Anantapur | 578 |
| Chittoor | 886 |
| East Godavari | 1738 |

| | |
|---|---|
| Guntur | 1177 |
| Kadapa | 2173 |
| Krishna | 1208 |
| Kurnool | 303 |
| Nellore | 1026 |
| Prakasam | 490 |
| Srikakulam | 670 |
| Visakhapatnam | 1417 |
| Vizianagaram | 145 |
| West Godavari | 3096 |
| State | 14907 |

**విమానాశ్రయాలు / రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల స్క్రీనింగ్:**

విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం మరియు సముద్ర ఓడరేవుల యందు అందరు ప్రయాణికుల స్క్రీనింగ్ జరుగుతోంది వీటిలో మొత్తం 12150 మంది ప్రయాణికులు మరియు సిబ్బందిని పరీక్షించారు. వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

| | |
|---|---|
| వైజాగ్ అంతర్జాతీయ విమానాశ్రయం | 9889 |
| వైజాగ్ మరియు గంగవరం పోర్ట్ | 1425 |
| కృష్ణ పట్నం పోర్ట్ | 836 |

## III. సేకరించిన నమూనాలు / పరీక్షలు :

* విశాఖపట్నం ఆసుపత్రిలో చేరిన మదీనా నుండి ప్రయాణ చరిత్ర కలిగిన పాజిటివ్ కేసు (పి 3) యొక్క కాంటాక్ట్ ను నెగెటివ్ గా నిర్ధారించారు.

| | -ve | +ve |
|---|---|---|
| Total number of samples tested till 23.03.2020 | **168** | **7** |
| Samples tested on 24.03.2020 | **61** | **1** |
| Number of results awaited | 14 | |
| **Total** | **251** | |

## IV. ల్యాబ్ లు :

అనంతపురంలో కొత్తగా ప్రారంభించిన విఆర్‌డిఎల్ COVID-19 కొరకు పరీక్షా నమూనాలను ప్రాసెస్ చేయడం ప్రారంభించింది

| District | LAB Location | Lab Capacity |
|---|---|---|
| Chittoor | SVIMS, Tirupathi | 60 |
| Krishna | Siddartha Medical College, Vijayawada | 60 |
| East Godavari | Rangaraya Medical College, Kakinada | 60 |
| Ananthapuram | Ananthapuram Medical College | 60 |

ప్రస్తుతం ఉన్న నాలుగు ప్రయోగశాలలు రెండు షిఫ్టులలో నమూనాలను పరీక్షించడం ప్రారంభించాయి మరియు ప్రతి ల్యాబ్ ఒక షిఫ్టులో 30 పరీక్షలు చేయగలదు.

## V. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు:

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్, 1897 లోని సెక్షన్ 2, 3 మరియు 4 క్రింద సంక్రమించిన అధికారాలను అనుసరించి జారీ చేసిన "ఆంధ్రప్రదేశ్ ఎపిడెమిక్ డిసీజ్ కోవిడ్-19 రెగ్యులేషన్, 2020" ద్వారా కోవిడ్-19 వ్యాప్తిని నివారించడానికి, అదుపులో ఉంచటానికి మరియు నియంత్రించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి G.O.Rt.No.189, HM & FW (B2) ని విడుదల చేసింది.
- ప్రభుత్వం G.O. నెం 202 & 204 ల ద్వారా COVID-19 వ్యాప్తి నిరోధించడం, నియంత్రించడం మరియు నివారించడానికి వివిధ చర్యలను ఆదేశించింది.
- G.O.Rt.No.209 ద్వారా 2020 మార్చి 31 వరకు ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించింది మరియు G.O.Rt.No.210 మరియు G.O.Rt.No.211 ద్వారా లాక్ డౌన్ అమలును క్రమబద్ధీకరించడానికి అనేక సూచనలు జారీ చేయబడ్డాయి.

## VI. కలెక్టర్లు / వైద్య బృందాలు తీసుకున్న సానుకూల చర్యలు :

- ప్రభుత్వ ఉత్తర్వు నెం .209, హెచ్ఎం అండ్ ఎఫ్‌డబ్ల్యు (బి 2) డిపార్ట్‌మెంట్, తేదీ : 22.3.2020 ప్రకారం జిల్లా కలెక్టర్లందరూ 2020 మార్చి 31 వరకు సి.ఆర్.పి.సి కింద సెక్షన్ 144 కు లాక్ డౌన్ కు ఆదేశాలు జారీ చేశారు.

## VII. ప్రభుత్వ సూచనలు :

**సాధారణ ప్రజలకు సలహాలు:**

- ప్రజలందరూ ఇంటివద్దనే వుండండి అత్యవసర అవసరాలకు మాత్రమే ఇంటి బయటకి రండి మనం ఈ ధృడసంకల్పం తో మాత్రమే ఈ కరోన మహమ్మారి వ్యాప్తిని అరికట్ట గలుగుతాము

- మరీ ముఖ్యంగా 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు మరియు 10 సంవత్సరాలు లోపు పిల్లలు అత్యవసర పరిస్తుతులలో తప్ప ఇల్లు దాటి బయటకు రాకండి.
- తుమ్ము / దగ్గు వచ్చినప్పుడు రుమాలు / తువ్వాలు / టిష్యూ పేపర్ లేదా మోచేయిని ఉపయోగించి ముక్కు మరియు నోటిని కప్పుకోవడం ద్వారా జాగ్రత్త వహించాలి.
- సబ్బు మరియు నీటితో తరచుగా చేతులను కడుక్కోవాలి.
- సామాజిక దూరాన్ని పాటించాలి.

**విదేశాలనుంచి వచ్చిన ప్రయాణీకులకు విజ్ఞప్తి**

- విదేశాల నుండి వచ్చిన వారు 14 రోజులు కఠినమైన స్వీయ గృహ నిర్బంధంలో ఉండాలి మరియు కుటుంబ సభ్యులు, బంధువులు లేదా సందర్శకులతో ఎటువంటి సన్నిహిత సంబంధాలు కలిగి ఉండకూడదు.
- జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వగైరా రోగలక్షణాలు కనపడితే, వెంటనే వైద్య సలహా కోసం 104 కి ఫోన్ చేసి వారి సలహా మేరకు, ప్రత్యేక 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకొని ఆసుపత్రికి RRT టీమ్ సహాయంతో చేరుకోవాలి.

## VIII. లాక్ డౌన్ మరియు ముఖ్యాంశాలు:

- ముఖ్య కార్యదర్శి మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సూచనల మేరకు, ప్రధాన జంక్షన్లలో నాకా బంధితో రాష్ట్రవ్యాప్తంగా కఠినమైన లాక్ డౌన్ అమలు చేయబడింది. వారి నివాసానికి 3 కిలోమీటర్లలో రోజువారీ అవసరమైన అవసరాలకు అత్యవసర సిబ్బంది మరియు నివాసితులను మాత్రమే అనుమతించడానికి పోలీసు సిబ్బందిని నియమించారు.

**104 హెల్ప్ లైన్ మరియు కోవిడ్ హెల్ప్ లైన్ :**

- COVID-19 యొక్క కాల్స్ స్వీకరించడానికి 2 PRI లైన్స్ రిజర్వు చేయబడ్డాయి. నేటి వరకు 2738 కాల్స్ 104 కాల్ సెంటర్ కి వచ్చాయి. ఇందులో 505 కాల్స్ గడిచిన 24 గంటలలో వచ్చినవి. ఈ కాల్‌లపై అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలపై మా ప్రయత్నాలకు పౌరుల భాగస్వామ్యం సహాయపడుతుంది, 56 మంది విదేశాలనుంచి తిరిగి వచ్చినవారు మా హెల్ప్‌లైన్ కు స్వయంగా సంప్రదించినారు.

- **COVID డ్యాష్ బోర్డు చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి.**
  http://hmfw.ap.gov.in/covid_dashboard.aspx

State Nodal Officer

**COVID-19** హెల్ప్ లైన్ (టోల్ ఫ్రీ ): **104** (24 గంటల సర్వీస్ )